క్లుప్తంగా...

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా.15, నల్లవంకాయ 18, పొడుగు వంకాయ 18, బెండకాయ 45, పచ్చి మిర్చి 45, బజ్జీమిర్చి 35, క్యాప్సికమ్ 45, పచ్చ కాకర 45, పందిరి బీర 45, క్యాబేజీ 13, క్యారెట్ 17, దొండ 35, గుండుబీన్స్ 65, గింజ చిక్కుడు 65, గోకరకాయ 50, కీర 15, దోసకాయ 28, బీట్‌రూట్ 15, ఉల్లిగడ్డ 14, ఆలుగడ్డ 18, చామగడ్డ 50, మొరంగడ్డ 13, కందగడ్డ 35, సొరకాయ 11, పొట్లకాయ 15, అరటికాయ 10, మునగకాయ 4–6, ముల్లంగి 3–5. ఈ ధరలు సోమవారం ఉదయం 9 గంటల వరకు అమలులో ఉంటాయి.

మైనార్టీల అభ్యున్నతికి కృషి



ఇఫ్తార్ విందులో పాల్గొన్న శ్రీనివాస్

రసూల్‌పురా: మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్. శ్రీనివాస్ అన్నారు. కంటోన్మెంట్ బోర్డు రసూల్‌పురా ఉషా గోదాం వద్ద ఇస్మాయిల్, ఉస్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో శ్రీనివాస్ పాల్గొన్నారు. రంజాన్ ఉపవాస ఇఫ్తార్ విందు శాంతి మత సామరస్యానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్, సలీం, యూసుప్, ఆసిన్, ముబీన్, అహ్మద్ పాల్గొన్నారు.

మహంకాళి దర్శనం



రాంగోపాల్‌పేట్: తెలంగాణ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా నగరానికి వచ్చిన తమిళనాడుకు చెందిన బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలితో సహా పలువురు ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వారు దేవాలయానికి రాగా ఆమె దేవాలయ విశిష్టత, ఇక్కడ జరిగే బోనాల ఉత్సవాల గురించి వారికి వివరించారు. బోనాల సందర్భంగా లక్షల మంది వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని ఆమె చెప్పారు.

సన్నిహిత హోం సందర్శన..

అడ్డగుట్ట: తుకారాంగేట్‌లోని సన్నిహిత గర్ల్స్ హోం ను తమిళనాడు బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సంగీత ఆదివారం సందర్శించి హోం లోని బాలికలతో మాట్లాడారు. బాలికలందరూ శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం మహంకాళి జిల్లా మహిళా మోర్చా నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇన్‌చార్జి జాజుల గౌరీ, ప్రధాన కార్యదర్శి అనిత, రాపోలు మాధురి, స్వప్న, మంజుల, అనూష, కళావతి, హంస రాజు, వీరేశం, నరసింహ, శివాజీ పాల్గొన్నారు.

చిరు ధాన్యాలకు మహర్దశ



చిరు ధాన్యాల అల్పాహారాన్ని అందజేస్తున్న దృశ్యం

లాలాపేట: పూర్వం పేదవాడి ఆకలి తీర్చిన చిరు ధాన్యాలకు మహర్దశ వచ్చిందని డాక్టర్ రామేశ్వర్‌రావు అన్నారు. చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో వండిన వివిధ రకాల అల్పాహారాన్ని మార్నింగ్ వాకర్స్, యోగా సాధకులు, సీనియర్ సిటిజన్స్‌కు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజు వారి ఆహారంలో చిరు ధాన్యాలను చేర్చితే ఆరోగ్యానికి ఎంతో రక్ష అన్నారు. దీనిపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మోహన్‌రావు, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, పలువురు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

అసంపూర్తి భవనాలకు 'ఓసీ'లు ఇవ్వరాదు

రాంగోపాల్‌పేట్: అసంపూర్ణంగా నిర్మాణమైన భవనాలకు కూడా ఎల్బీనగర్ జోన్ ఇన్‌చార్జి టౌన్ ప్లానర్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు అందిస్తున్నారని వీటిపై పూర్తి విచారణ చేపట్టాలని జన తెలంగాణ రైట్స్ సొసైటీ అధ్యక్షులు వడ్డెం శ్యాం బుద్ధభవన్‌లోని జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ డీజీకి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అవినీతి అక్రమాలతో నిర్మాణం పూర్తి కాకున్నా అలాంటి భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తూ జీహెచ్‌ఎంసీ ఆదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు. వీటికి సంబంధించిన అన్ని సాక్ష్యాలను అందించినట్లు ఆయన వెల్లడించారు.

'గాంధీ' డైట్ నిర్వహణకు కొత్త టెండర్లు!

- స్టేట్ డైట్ కమిటీ నిర్ణయం
- డిస్ట్రిక్ట్ కమిటీకి నిర్వహణ బాధ్యత



ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న దృశ్యం (ఫైల్)

సాక్షి ఎఫెక్ట్..

గాంధీఆస్పత్రి: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి డైట్ క్యాంటిన్ నిర్వహణ చిక్కుముడి ఎట్టకేలకు వీడనుంది. ఆస్పత్రిలో ఇన్ పేషేంట్లుగా చికిత్స పొందే రోగులకు ఆహారం అందించే డైట్ కాంట్రాక్టుకు నూతనంగా టెండర్లు ఆహ్వానించేందుకు రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ నేతృత్వంలోని రాష్ట్ర డైట్ కమిటీ నిర్ణయించి, నూతన టెండర్ల ప్రక్రియ, నిర్వహణ బాధ్యతలను జిల్లా డైట్ కమిటీకి అప్పగించింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలోనే డైట్ టెండరు తేదీలను ఖరారు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు.

కోర్టు వివాదాలు, సంబంధిత ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరి, నిర్ణయాల్లో తీవ్ర జాప్యం జరగడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెంచిన ధరలు గాంధీఆస్పత్రిలో అమలు కాలేదు. సుమారు ఆరు నెలల పాటు వాదోపవాదాలు విన్న న్యాయస్థానం రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరస్పర సహాయ సహకారాలతో సమస్యను పరిష్కరించుకోవాలని, మరోమారు కోర్టు మెట్లు ఎక్క వద్దని చీవాట్లు పెట్టింది. ఈ విషయమై 'గాంధీ రోగులపై శీతకన్ను' అనే శీర్షికతో 'సాక్షి' ప్రచురించిన కథనానికి వైద్యమంత్రి హరీష్‌రావుతోపాటు వైద్య ఉన్నతాధికారులు స్పందించారు.

సాక్షి కథనంతో కదిలిన ఫైల్



దించారు. స్టేట్ డైట్ కమిటీలో పెండింగ్‌లో ఉన్న ఫైలుకు తక్షణమే మోక్షం లభించేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుత టెండర్లను రద్దు చేసి, నూతన ధరల ప్రకారం గాంధీ డైట్ టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నిరుపేదల రోగులకు బలవర్ధకమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని నిర్ణయించి టెండరు నిర్వహణ బాధ్యతలను జిల్లా డైట్ కమిటీకి అప్పగించింది.



నూతన ధరలు ఇలా..

ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన రోగులకు మెరుగైన వైద్యసేవలతో పాటు త్వరితగతిన స్వస్థత చేకూరేందుకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రోగులు, రోగి సహాయకులు, ట్రైబల్ పేషెంట్లకు డైట్ ఛార్జీని రూ.40 నుంచి రూ.80, టీబీ, మెంటల్, థెరపిటిక్ పేషెంట్లకు రూ. 56 నుంచి రూ.112, డ్యూటీ డాక్టర్లకు రూ.80 నుంచి రూ.160లకు పెంచుతూ 2022 మార్చి 21వ తేదీన జీవో నంబరు 34 ను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అప్పటికే ఉన్న డైట్ కాంట్రాక్టులను రద్దు చేసి, నూతన ధరల ప్రకారం టెండర్లు పిలిచి, అర్హులకు డైట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించింది.

టెండరు తేదీలపై జిల్లా డైట్ కమిటీకి లేఖ రాశాం..



స్టేట్ డైట్ కమిటీ ఆదేశాల మేరకు గాంధీ డైట్ క్యాంటిన్ నూతన టెండర్లు ప్రక్రియ తేదీలను ఖరారు చేయాలని జిల్లా డైట్ కమిటీకి లిఖితపూర్వకంగా లేఖ రాసాం. పెంచిన ధరల ప్రకారం నిరుపేద రోగులకు ఆహారం అందించే విషయంలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగింది. కోర్టు వివాదాలు సమసిపోయినట్లు భావిస్తున్నాం. రెండు కాంట్రాక్టు సంస్థలకు టెర్మినేషన్ ఆర్డర్స్ అందించాం. డైట్ టెండర్లు పారదర్శకంగా నిర్వహించి రోగులకు బలవర్ధకమైన ఆహార పదార్థాలతో పాటు, మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తాం.

–రాజారావు, గాంధీ సూపరింటెండెంట్

ప్రభుత్వ ఆస్పత్రికి స్థలం కేటాయించాలి

అఖిలపక్షం డిమాండ్



అఖిల పక్షం సమావేశంలో ఐక్యత చాటుతున్న నేతలు

లాలాపేట: ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటుకు కచ్చితంగా స్థలం కేటాయించాల్సిందే అని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం తార్నాక డివిజన్ మాణికేశ్వర్‌నగర్‌లో ' చేయిచేయి కలుపుదాం భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దాం 'అంటూ అఖిల పక్షం నేతలతో కలిసి పెద్ద ఎత్తున సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మాణికేశ్వర్‌నగర్‌లో హాస్పిటల్ ఏర్పాటు నిర్మాణం జరిగే వరకు పార్టీలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్‌రెడ్డి, బీజేపి రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి, సికింద్రాబాద్ టీడీపీ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ పాల్గొని బస్తీ వాసుల పోరాటానికి మద్దతు తెలిపారు. హాస్పిటల్ ఏర్పాటయ్యే వరకు బస్తీ వాసులకు అండగా ఉంటామన్నారు. ప్రైవేట్ వాళ్లకు పెట్రోల్ బంక్‌లు, సినిమాహాళ్లు, హోటళ్లకు ఓయూ స్థలాలను అప్పనంగా లీజుకు ఇస్తున్నారు కానీ.. ఓయూ పక్కనే ఉన్న బస్తీ వాసులకు హాస్పిటల్ కోసం ప్రతిపాదించిన స్థలం తమదంటూ ఓయూ అధికారులు అనడం దారుణమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నిర్మాణంలో కూలీలుగా పని చేసిన మాణికేశ్వర్‌నగర్(వడ్డెర బస్తీ) వాసులకు హాస్పిటల్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించడంలో ఓయూ అధికారులు వివక్షను చూపరాదన్నారు. ఓయూ కేంద్రంగా కొనసాగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఓయూ విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలిచిన మాణికేశ్వర్‌నగర్ వాసుల పట్ల యూనివర్సిటీ అధికారుల వైఖరి సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాణికేశ్వర్‌నగర్ వాసులు ఆలకుంట హరి, గండికోట విజయ్‌కుమార్, ఏ. శ్రీనివాస్, ప్రశాంత్, కళ్యాణ్, ఓర్సు శేఖర్, రవితేజ, నర్సింహ్మ, బస్తీ వాసులు పాల్గొన్నారు.

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

ఏసీపీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాసరావు

చిలకలగూడ : హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే ర్యాలీలు, శోభాయాత్రలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చిలకలగూడ ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. చిలకలగూడ ఠాణా ప్రాంగణంలో ఆదివారం ఆలయాల నిర్వాహకులు, కాలనీ, బస్తీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డీజేలకు అనుమతిలేదని, మతసామరస్యంతో శాంతియుత వాతావరణంలో హనుమాన్ జయంతి నిర్వహించుకోవాలని, ర్యాలీలు, శోభాయాత్రను పగటిపూట చేపడితే ప్రజలంతా వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేపట్టాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఠాణా పరిధిలో ఇప్పటి వరకు 11 ర్యాలీలకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ నరేష్, అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఐలు తుల్జారామ్, కిషోర్, శ్వేత, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



స్థానికులతో మాట్లాడుతున్న శ్రీగణేష్

రాంగోపాల్‌పేట్: మోండా డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు శ్రీగణేష్ పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యల గురించి ఆయన దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతుండటంతో దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడాల్సి వస్తుందని కాలనీ వాసులు వాపోయారు. జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ఆయన వెంట వెంకటేష్, భిక్షపతి, బాబురావు, సువర్ణ, విష్ణు, శోభ ఉన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కాచిగూడ: రాష్ట్ర వ్యాప్తంగా 12,769 పంచాయతీలలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం నారాయణగూడలోని ఏఐటీయూసీ భవన్‌లో వెంకటరాజ్యం అధ్యక్షతన తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ అడ్వైజర్ ఎం.డీ. యూసుఫ్, జేఏసీ చైర్మన్ పాలడుగు భాస్కర్, జేఏసీ సెక్రటరీ జనరల్ యజ్ఞ నారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. జీవో నెంబర్ 60 ప్రకారం కారోబార్, బిల్ కలెక్టర్‌లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 22,750 వేతనంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయించాలన్నారు. ఆ గ్రాంటు నుంచే వేతనాలను చెల్లించాలన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా 2021 జనాభా ప్రాతిపదికన కార్మికులను పరిగణించాలని ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలన్నారు. జీవోనెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాలడుగు సుధాకర్, వెంకన్న, దాసు, నరసింహారెడ్డి, ఆర్కే నాయుడు, మల్లయ్య తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



విద్యాసాగర్

సికింద్రాబాద్: ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సికింద్రాబాద్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా సీతాఫల్‌మండికి చెందిన కే.ఏ. విద్యాసాగర్ నియమితులైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం పూర్తిస్థాయి కమిటీని కూడా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా చలపతి గిరి, అంబాల రాజేశ్వరరావు, తోపుల విష్ణు, గోవర్ధన్, ప్రధాన కార్యదర్శులుగా జీవీ కృష్ణ, ఎంజే సీతారం, సహాయ కార్యదర్శులుగా చంద్రశేఖర్, ఏఎస్. భాస్కర్ గిరి, ధనుష్, సురేందర్, వెంకట రమణ, దిలీప్, సుధాకర్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా కిషోర్, మనోజ్, యశ్వంత్, సందీప్, సాయినాథ్, కోశాధికారి శివ ప్రసాద్, సభ్యులు వెంకటేష్, లక్ష్మీ, లలితను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

చీపురు తెచ్చిన గొడవ

- ధర విషయమై ఇద్దరు దుకణదారుల సరస్పర దాడులు

చిలకలగూడ: చీపుర ధర రెండు దుకాణాల నడుమ గొడవకు దారి తీసి దాడులకు పాల్పడడంతో ఇరువురు గాయాలకు గురైన ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతాఫల్‌మండి డివిజన్ శివాజీ విగ్రహ ప్రాంతంలో నిర్మల్ (23) రాందేవ్ ఫ్యాన్సీ షాపు, అదే షాపు ఎదురుగా వర్ధన్ గిఫ్ట్స్ షాపును మనోహర్ కుమార్ (25) నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ఓ మహిళ వర్ధన్ షాపులో రూ.180 కు చీపురు కొనుగోలు చేసింది. సదరు చీపురు మా షాపులో రూ.150కే దొరుకుతుందని రాందేవ్ షాపు ఉద్యోగి ఆమెకు చెప్పాడు. సదరు మహిళ వర్ధన్ గిఫ్ట్స్ షాపునకు వెళ్లి వాగ్వాదం చేయడంతో రూ. 30 తిరిగి ఆమెకు చెల్లించాడు. శనివారం రాత్రి ఇదే విషయమై మరోమారు రెండు షాపుల యజమానులు నిర్మల్, మనోహర్ కుమార్ గొడవ పడ్డారు. క్షణికావేశానికి లోనై అందుబాటులో ఉన్న కర్రలతో ఒకరిపైఒకరు దాడులకు పాల్పడి గాయపర్చుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసులు నమోదు చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని సీఐ నరేష్ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ ఉద్యమం చేసి అమరులైన వారి మరణాలు ప్రభుత్వానికి గుర్తుకు రావడం లేదని మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టుల్లో కూడా మాదిగలకు తగిన అవకాశాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాదిగలను విస్మరిస్తే వచ్చే ఎన్నికల్లో మాదిగలు బీఆర్‌ఎస్ పార్టీని కూడా విస్మరిస్తారని హెచ్చరించారు. తెలంగాణలో మాదిగ ఉపకులాలతో పాటు 18 శాతం ఉన్న వీరిని అణచివేస్తున్నారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్‌పైన టి.ఎస్.సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 150 అడుగుల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని, లిడ్ క్యాప్ కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ నతానీయల్, పురుషోత్తం, బంధు సొసైటీ అధ్యక్షులు వీరస్వామి, యాదయ్య, సుదర్శన్‌బాబు, డాక్టర్ వంశీ తిలక్, పవన్‌కుమార్, గంధం నాగరాజు, భాస్కర్ తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

పనిచేసే వాళ్లకే పట్టం కట్టాలి

ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే వారికే ప్రజలు ఎన్నికల్లో పట్టం కట్టాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్ పేట్ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గులాబీ జెండా పేదోళ్లదని అభివర్ణించారు. సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి అయిన కిషన్‌రెడ్డి ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలకు అందుబాటులో కూడా ఉండటం లేదని ఆరోపించారు. పని చేసే వారిని ఓడించి కూర్చోపెడుతున్నారని తన తనయుడు తలసాని సాయికిరణ్ యాదవ్‌ను చూపుతూ వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రజలపై పైసాభారం లేకుండా ఉచితంగా డబుల్ బెడ్రూమ్‌లు నిర్మించి ఇవ్వడం జరిగిందని బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో ఐడీహెచ్ కాలనీ, సీసీనగర్, పొట్టి శ్రీరాములునగర్, జీవై కంపౌండ్, గొల్లకొమురయ్య కాలనీ, బండ మైసమ్మ నగర్ బస్తీల్లో పెద్ద ఎత్తున డబుల్ బెడ్రూమ్ నిర్మించి విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఖాళీ స్థలం ఉన్న వారు ఇల్లు కట్టుకోడానికి వీలుగా ప్రభుత్వం రూ. 3 లక్షలు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. కార్పొరేటర్లు హేమలత, మహేశ్వరీ, లక్ష్మీబాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్, నాయకులు తలసాని సాయికిరణ్ యాదవ్, పవన్‌కుమార్ గౌడ్, వెంకటేశన్, ఏసూరి మహేష్, ప్రేమ్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆలోచనను మానుకోవాలి..

సనత్‌నగర్: వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ఆ ఆలోచనలను మానుకోవాలని మంత్రి తలసాని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో కలిసి తాము చేస్తున్న పోరాటానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న అన్ని కేంద్ర సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ లక్షలాది మంది బతుకులను రోడ్డున పడేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం రుణ సౌకర్యం కల్పించకుండా, రా మెటీరియల్ సరఫరా చేయకుండా పరిశ్రమను నష్టాల్లోకి తీసుకెళ్లి ప్రైవేటుపరం లేదా తన కార్పొరేట్ అనుచరుల పరం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రిని కలిసిన వారిలో రాజ, శివ, శ్రీరామ్, సునీల్, మురళి, హరీష్ ఉన్నారు.

దేవాలయాల అభివృద్ధికి చర్యలు..

పద్మారావునగర్: అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సీసీ నగర్‌లో సాయిబాబా దేవాలయం పునర్నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటికే సనత్‌నగర్ నియోజకవర్గంలో పలు దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తలసాని సాయికిరణ్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు శాంతికుమార్, కమల్‌కుమార్, రాహుల్ కుమార్, పరుశురాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓట్లు పునరుద్ధరించాలంటూ కేంద్రమంత్రికి లేఖలు



రాజ్‌నాథ్‌సింగ్‌కు రాసిన లేఖను చూపిస్తున్న క్రిశాంక్

రసూల్‌పురా: రసూల్‌పురా సీబీఎస్‌నగర్‌లో నాలుగు దశాబ్దాలుగా ఉంటున్న పేదల ఓటు హక్కు అధికారులు తొలగించడంతో తమ ఓటు హక్కును పునరుద్ధరించాలని బస్తీ వాసులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో సీబీఎస్‌నగర్‌లో శనివారం రాత్రి నుంచి బస్తీనిద్ర చేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. దాదాపుగా 700 మంది స్థానికులతో కలిసి ఓటు హక్కు కల్పించాలని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు క్రిశాంక్ లేఖలు రాశారు. ఈ సందర్భంగా క్రిశాంక్ మాట్లాడుతూ.. తొలగించిన 35వేల మంది ఓటుహక్కును కల్పించాలని కోర్టును ఆశ్రయించాని, ఈ విషయమై మంత్రి కేటీఆర్ రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాశారని చెప్పారు. వివిధ వార్డుల్లో తొలగించిన వారి ఓటుహక్కు పునరుద్ధరించే వరకూ బస్తీవాసులకు అండగా ఉంటామని క్రిశాంక్ హామీ ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ త్వరలో మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోనిస రఘు, ఫహీమ్, సాగర్, సాయి త్రివేద్, యూనుస్, రాజు పాల్గొన్నారు.



శాంతి ర్యాలీ ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా మట్టల ఆదివారం

అడ్డగుట్ట: సౌత్ లాలాగూడలోని సీఎస్ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగ (పామ్స్ సండే) వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో క్రైస్తవులు సౌత్ లాలాగూడలోని సీఎస్ఐ చర్చి నుంచి మెట్టుగూడ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. ఏసుక్రీస్తు మొదటిసారి జెరుసలేంలో అడుగు పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ మట్టల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ ప్రసన్న కుమార్, రెవరెండ్ జాక్విలిన్ కుమార్, కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో..

రాంగోపాల్‌పేట్: సికింద్రాబాద్ క్లాక్ టవర్ ప్రాంతంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, యేసు క్రీస్తు సందేశాలను అందించారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా క్రైస్తవులందరూ ఈత మట్టలను పట్టుకుని క్రీస్తు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. చర్చి నుంచి సెయింట్ మేరీస్ రోడ్, సెయింట్ ఫ్రాన్సిస్ రోడ్, ఎస్డీరోడ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు.

లాలాపేటలో..

లాలాపేట: మట్టల ఆదివారం (పామ్స్ సండే) వేడుకలను ఆదివారం తార్నాక డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. తార్నాకలోని ఐనోస్ చర్చి, బాప్టిస్టు చర్చి, లాలాపేటలోని మెథడిస్టు చర్చి, లోగోస్ గాస్పల్ చర్చ్, ఎవాంజలికల్ బాప్టిస్టు చర్చిల వద్ద క్రైస్తవులు ఖర్జూరపు మట్టలు పట్టుకుని హోసన్నా జయం జయం అంటూ పాటలు పాడారు. లాలాపేటలో వివిధ చర్చిల ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సుదర్శన్, ఆచార్య అహరోన్ తీగుళ్ల, డేవిడ్ రాజ్, బాల్‌రాజు, గొంగళ్ల సునీల్, రాజేష్, నవీన్ పాల్, ఏలిషమ్మ, క్రైస్తవ నాయకులు బాస్కుల కొమురయ్య

ఆటిజంపై అవగాహన పెంపొందించుకోవాలి



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

కవాడిగూడ: కవాడిగూడలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాధవ్ ఆటిజం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటిజం అవేర్నస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆటిజం అవేర్నస్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఐవీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటిజంపై ప్రజలు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ప్రొఫెసర్ నీరజ్ అగర్వాల్, రాజేష్, నూరజ్‌సింగ్, డాక్టర్ ప్రణీత్మాల, మాధవ్ ఆటిజం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ సుమన్‌సరఫ్, ఉపాధ్యక్షులు సునీల్‌సరఫ్, కార్యదర్శి దిలీప్ అన్సారీ, సంయుక్త కార్యదర్శి రూపాలిసా, కోశాధికారి సుష్మా అగర్వాల్ తదితరులున్నారు.

విద్యార్థులు దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యార్థులు దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని భాస్యం మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ శోభారెడ్డి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాఠశాల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు బాల్యం నుంచే మంచి అలవాట్లు నేర్పించాల్సిన అవసరం ఉందని దీనికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కీలక పాత్ర పోషించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన విద్య ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు తోడ్పడుతుందన్నారు. అంబర్‌పేట్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, విద్యావేత్త శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలను అందజేశారు.